క్లుప్తంగా

సచివాలయ ఉద్యోగుల ఆపన్నహస్తం


నగదు సాయమందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందిన శివంగి వాసు కుటుంబానికి సచివాలయ ఉద్యోగులు ఆపన్న హస్తం అందించారు. ఎంపీడీవో పి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో సీహెచ్ కపాసుకుద్దిలోని బాధిత కుటుంబానికి సచివాలయ ఉద్యోగుల సంఘం తరపున సేకరించిన రూ.46,601 విరాళాన్ని సోమవారం అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కాయ భీమసేన్, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కార్యదర్శి పులకల శ్రీరాములు, సచివాలయ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు పొల్లాయి అశోక్, పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతలు జి.వీరభద్రస్వామి, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

‘ఎలాంటి వసూళ్లు చేయలేదు’

టెక్కలి: ఈనెల 19వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఉత్తరాంధ్ర గ్రానైట్ యాజమాన్యం నుంచి కొంతమంది వైఎస్సార్‌సీపీ నాయకులు బలవంతంగా వసూళ్లు చేస్తున్నట్లు వచ్చిన కథనాలు, ఆరోపణలు అవాస్తవమని ఉత్తరాంధ్ర గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాడ గణపతి, కార్యదర్శి హరి తదితరులు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. బలవంతగా వసూళ్లు చేస్తున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యుల మధ్య తగాదాలు సృష్టించేందుకు ఇటువంటి కథనాలు ప్రచురించారని మండిపడ్డారు. తప్పుడు కథనాలు మానుకోవాలని సూచించారు.

ఉపాధి పనులు కల్పించండి


డ్వామా పీడీ చిట్టిబాబుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సంతబొమ్మాళి: మండలంలోని నర్సాపురం పంచాయతీ ఆనందపురం (యర్నాగులపేట) గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు శ్రీకాకుళంలో సోమవారం జరిగిన కలెక్టర్ స్పందనలో డ్వామా పీడీ చిట్టిబాబుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం, అధికారులు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతీ కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలని పదేపదే చెబుతున్నప్పటికీ, తన గ్రామంలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు లేనందున పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌తో ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అలాగే పరిస్థితిని ఏపీవోకి తెలియజేసినా చర్యలు శూన్యమని వాపోయారు.

ఆర్థిక సాయం అందజేత


ఆర్థిక సాయం అందజేస్తున్న సేవాసంస్థ సభ్యులు

మందస: మండలంలోని మూలిపాడు పంచాయతీ గోపాలపురం గ్రామానికి చెందిన సింగారపు గిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రోజుకూలీ చేసుకొని బతుకుతున్న గిరి కుటుంబం ఆయన మరణంతో పెద్దదిక్కు కోల్పోయింది. విషయం తెలుసుకున్న పవన పుత్ర సేవా సంస్థ ఆ కుటుంబానికి సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసింది. అదే విధంగా చిన్నారుల విద్యకు కూడా సాయం చేస్తామని సంస్థ వ్యవస్థాపకుడు మజ్జి భాస్కరరావు, బుడుకు సురేష్, నిమ్మాడ ప్రకాశ్, ఒడిసి నవీన్, నెయ్యిల ప్రేమ్‌కుమార్ చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు, స్థానిక యువత సింహాచలం, నవీన్, చంటి, శంకరరావు, జగదీష్, మధు, రవి, కృష్ణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

విఫోర్ నీడి సంస్థ ఔదార్యం


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: గత కొద్దిరోజులుగా కేన్సర్‌తో బాధపడుతున్నవారికి ఆర్థిక సాయం అందించి అమెరికాకు చెందిన విఫోర్ నీడి సంస్థ ఔదార్యం చాటుకుంది. వడ్డీవాడ గ్రామానికి చెందిన కె.టి.నాయుడు, వల్లేవలస గ్రామానికి చెందిన నీలవేణిలకు చెరో రూ.10 వేలు చొప్పున్న ఆర్థిక సాయం మనబడి అసోసియేషన్ ద్వారా సోమవారం అందించారు. కార్యక్రమంలో మనబడి అసోసియేషన్ ప్రతినిధులు మెండ రామినాయుడు మాస్టర్ రెడ్డి సూరిబాబు, గెదేల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, రొక్కం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


కవిటి: కొత్తపుట్టుగలో సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు


సంతబొమ్మాళి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


నందిగాంలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షేమాన్ని చెబుతూ..!


కంచిలి: గోకర్లపురం గ్రామంలో...


మందస: రాధాకృష్ణపురం గ్రామంలో...

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు. – సాక్షి నెట్‌వర్క్


కాశీబుగ్గ: పలాస 25వ వార్డులో ఆకట్టుకున్న వెదురుతో చేసిన ఫ్యాన్ గుర్తు


ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి గ్రామంలో...


ఇచ్ఛాపురం రూరల్: బిర్లంగి సచివాలయం పరిధిలో...


కవిటి: బొరివంక గ్రామంలో...

వైఎస్సార్‌సీపీ హయాంలోనే అభివృద్ధి


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- డోలగోవిందపురం సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం

కంచిలి: వైఎసోస్సార్‌సీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని డోలగోవిందపురం సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా పార్టీ జెండాను గ్రామంలో ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ హృషికేష్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి


సంతబొమ్మాళి: మాట్లాడుతున్న పేరాడ తిలక్

- కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్

సంతబొమ్మాళి: మూలపేట పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి ఈనెల 19వ తేదీన విచ్చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కోరారు. మండలంలోని నౌపడ, మూలపేటలో సీఎం పర్యటన ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందన్నారు. పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని తెలిపారు. పోర్టు కోసం భూములు త్యాగం చేసిన రైతులకు ప్రభుత్వం తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామ్మూర్తి, దుక్క భూషణరెడ్డి, రామరాజు తమన్న కిరణ్, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: టెక్కలి ప్రాంత ప్రజల కలను సాకారం చేసేందుకు విచ్చేస్తున్న సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇన్‌చార్జి ఏపీఎం నీలవేణి ఆధ్వర్యంలో జరిగిన సీసీలు, సీఎఫ్‌ల సమావేశంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి మహిళలు సీఎం సభకు హాజరయ్యేలా చూడాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి పాల్గొన్నారు.

టెక్కలి: సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా మహిళలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పోర్టుతో జిల్లా అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

కాశీబుగ్గ: నూతనంగా ప్రారంభించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని విశాఖ రేంజ్ డీజీఎం వి.నీలిమ సూచించారు. పలాసలోని పాత సత్యసరోజని లాడ్జి భవనంలో ఏర్పాటు చేసిన నూతన బ్యాంక్ శాఖను పీసీఎంఏ అధ్యక్షుడు మల్లా సురేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో 12,700 బ్రాంచ్‌లు, 13 వేల ఏటీఎంలు ఉన్నాయని, వాటి ద్వారా ఖాతాదారులకు అనేక పథకాలతో సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో లండన్, దుబాయ్, నేపాల్, భూటాన్, తదితర దేశాల్లో బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. విశాఖ రేంజ్‌లో ప్రస్తుతం 66 బ్రాంచ్‌లు ఉండగా పలాసలో నూతనంగా ప్రారంభించామని, రూ.10 కోట్లతో లావాదేవీలు జరుగుతాయని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. పీసీఎంఏ అధ్యక్షుడు మల్లా సురేష్ మాట్లాడుతూ జీడి వ్యాపారస్తులకు మార్చి నుంచి జూన్ వరకు జీడిపిక్కల కాలంలో నగదు అవసరముంటుందని, ఆ సమయంలో వ్యాపార రుణాలు మంజూరు చేసేందుకు దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఏటీఎంను పలాస వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మల్లా భాస్కరరావు, లాకర్ రూమ్‌ను జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు శాసనపురి మురళీలు ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీఎం కార్యదర్శి కేవీ శివ, బ్యాంక్ అధికారులు ఎల్.అప్పలరాజు, ఎ.గోవిందరావులు పాల్గొన్నారు.


బ్యాంకు ప్రారంభిస్తున్న మల్లా సురేష్‌కుమార్

‘రాజీనామా చేస్తాం’

మందస: బోయ, వాల్మీకిలను గిరిజన జాబితాలో చేర్చడానికి జరుగుతున్న ప్రయత్నాలు విరమించుకోవాలని, లేకపోతే పదవులకు రాజీనామా చేస్తామని టంగరాపుట్టి ఉప సర్పంచ్ సవర హడ్డి, వార్డు మెంబర్లు సవర రామన్న, భాస్కరరావు, సుశీల, మహాలక్ష్మి, క్లస్టర్ ఇన్‌చార్జి సవర డొంబురు తెలియజేశారు. ఈ మేరకు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావుకు సోమవారం ఒక లేఖను అందించారు. ఇప్పటికే గిరిజనులు వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మర్యాదపూర్వక భేటీ


ఎమ్మెల్సీ నర్తును సత్కరిస్తున్న పద్మావతి

కవిటి: స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా విజయం సాధించిన నర్తు రామారావును వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్సీ నర్తు రామారావును సత్కరించారు. రానున్న ఎన్నికల్లో ఇచ్ఛాపురం స్థానాన్ని కచ్చితంగా గెలిపించుకొని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వడానికి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుదామన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి


ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

కంచిలి: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాని ఎంఈవో సప్పటి శివరాంప్రసాద్ సూచించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కూల్ ఆఫ్ టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్‌ఎం పురందరి బిసాయి అధ్యక్షతన సోమవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ దుర్యోధన, విశ్రాంత హెచ్‌ఎం ఎస్.సోమేశ్వరరావు, ఎస్.ఆర్.సి.పురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భగవతిరావు తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మక చిత్రాలు నిర్మించాలి


పురుషోత్తంను సత్కరిస్తున్న ఎస్‌జీఎఫ్ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: ఎస్‌జీఎఫ్ సినిమాతో తానేంటో నిరూపించుకున్న చిత్ర నిర్మాత, దర్శకుడు మజ్జి పురుషోత్తం మరిన్ని సందేశాత్మక చిత్రాలు నిర్మించాలని ఎస్‌జీఎఫ్ సంస్థ సభ్యులు ఆకాంక్షించారు. ఈ మేరకు మండలంలోని తిప్పనపుట్టుగ గ్రామంలో సోమవారం సత్కరించారు. తమ సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను చలనచిత్రం ద్వారా చూపించిన పురుషోత్తం భవిష్యత్‌లో మంచి దర్శకుడిగా ఎదగాలని అభిలాషించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

- మంత్రి సీదిరి అప్పలరాజు
- కేదారిపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

పలాస: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని కేదారిపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మహిళల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కంబిరిగాం భూ సమస్యను మనమే పరిష్కరించామన్నారు. ఇంకా కొన్ని లోటుపాట్లు ఉన్నాయని వాటిని కూడా సరిచేస్తామని తెలియజేశారు. కేదారిపురం పంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, స్థానిక సర్పంచ్ బోడసింగి ధనుంజయరావు, ఎంపీటీసీ కనగల షణ్ముఖరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్, దువ్వాడ రవి, బొడ్డపాడు ఎంపీటీసీ మద్దిల పాపారావు, సర్పంచ్ తామాడ మదన్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, చింతాడ మాధవరావు, గొర్లె వేణు, జి.మోహనరావు, బొత్స షణ్ముఖరావు, ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు, ఈవోపీఆర్డీ మెట్ట వైకుంటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సచివాలయం ఏర్పాటు చేయండి

- బెల్లుపడ గ్రామస్తుల వినతి

కంచిలి: మండలంలోని బెల్లుపడ పంచాయతీ పరిధిలో గ్రామాల కోసం ప్రత్యేక గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ అయిధం జయరాం తదితరులు కోరారు. ఈ మేరకు సోమవారం బెల్లుపడ గ్రామానికి విచ్చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం తాము కేసరపడ సచివాలయం పరిధిలో ఉన్నామని, అక్కడ సచివాలయం పరిధిలో 3 పంచాయతీలు కలిపి ఆరు వేలకు పైగా జనాభా ఉండడంతో తమ పంచాయతీ గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు పాల్గొన్నారు.


జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ రామారావు, సాయిరాజ్‌లను సన్మానిస్తున్న గ్రామస్తులు

సంక్షిప్తంగా..

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం


సోంపేట: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

సోంపేట: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి ఎస్.వరహాలు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని సంస్కార భారతి విద్యాసంస్థలో అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం అవగాహన కల్పించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది అందజేస్తున్న సేవలకు విద్యాసంస్థల చైర్మన్ ఎన్ని దేవరాజు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఎస్.మోహనరావు, ఎం.రమేష్ నాయుడు, కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస మండలం రామకృష్ణాపురం సత్యసాయి పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ సిబ్బంది విన్యాసాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌వో సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీడిపంట వివరాలు సేకరించాలి

మందస: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండిస్తున్న జీడిపంట వివరాలను సేకరించాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు సూచించారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీడిపిక్కలు పండించే మహిళా రైతుల నుంచి పూర్తిస్థాయి సమాచారం సేకరించాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కోశాధికారి బాలక విజయశ్రీ, అకౌంటెంట్ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి


ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ యశోద

సోంపేట: ఉపాధి వేతనదారులు వడదెబ్బకు గురవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జెడ్పీటీసీ తడక యశోద సూచించారు. మండలంలోని పలాసపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సోమవారం పరిశీలించి వేతనదారులతో మాట్లాడారు. వేసవి నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని సూచించారు. అనంతరం వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తడక జోగారావు, ఏఎస్ఎం విద్యావతి తదితరులు పాల్గొన్నారు.